
# అనుభూతులు - ఆంతర్యాలు

'ఛాయ'




"శ్యామా" ప్రేమగ పిలిచాడు రాజా.

ఆఁ : వస్తున్నా '

శ్యామల చిరునవ్వులు చిందిస్తూ చిద్విలాసంగా నిలబడింది. . .

"ఏమిటి ? శ్యామా ! రోజూ ప్రతిమూలనా ? త్వరగ ఇవ్వాలిమరి."

"ఏమిటండీ, మీరు మరీనూ! రోజూ ఈ చిలిపి తనం తండ్రి అయినాకూడానూ' గోముగా అంది శ్యామల

"సరేలే ! తండ్రి నయినంతమాత్రాన నీ భర్తనికానా ! త్వరగా ఇవ్వు- నాకు టైమయి పోతోంది మరి." రాజు కొంచెం ముందుకు వంగాడు, అతని మెడచుట్టు రెండు చేతులువేసి నెమ్మదిగ మెడఎత్తి తన అందమైన ఎఱ్ఱటి చిన్న మూతిని రాజు అధరద్వయంతో కలిపివేసింది శ్యామల.

రాజు నిటారుగ నిలబడి పై సర్దుకుంటూ వెళ్ళి పోయాడు. కారు గేటుదాటి వెళ్ళేవరకు అలాగే నిలబడింది శ్యామల. ఆమె మనసులో ఏవో ఆలో చన మెదులుతోంది. పెళ్ళిలో అందరూ తమది ఎంతో అందమైన జంట అంటూ పొగిడారు. నిజమే. రాజు చాలా అందమైనవాడు అంత అందమైన మనిషికి - అంత అందమైన గుణం ఉండటం తన అదృష్టం, శ్యామల తలుపులు మూసి వెనక్కి తిరిగింది.

ఎవరో తలుపులు కొడుతున్నారు; ఎదురుగ కాలింగ్‌బెల్ ఉన్నా, ఈ తలుపులు కొట్టటంచూస్తే చిరాకు అనుకుంటూనే తలుపులు తెరిచింది. ఎదు రుగ చిన్న పనిపిల్లలా కన్పిస్తున్న ఆకారం.

"ఏంకావాలి ?"

"శ్యామలమ్మగారు మీరేనా ?" వచ్చిన పిల్ల శ్యామలవంక చూస్తూ అమాయకంగా ప్రశ్నిం చింది.

"అవును; ఏం ?"

'ఇది వసంతమ్మగారు' మీ చేతికి ఇవ్వ మన్నారు ' అంటూ పరికిణీ చాటునుండి, పొడవాటి కవరు తీసి శ్యామల చేతుల్లో పెట్టింది ఆ పిల్ల.

శ్యామ కవరు అందుకుంది, కొంచెం బరువుగ ఉంది. ఏం ? వ్రాసివుంటుందబ్బా అనుకుంటూ పని పిల్లవేపు చూసింది శ్యామల.

"ఇంక నే వెడతానండమ్మా " అంటూ సెలవు తీసుకుని వెళ్ళిపోయింది పనిపిల్ల.

... తమపులు మూసి వచ్చి, సోఫాలో కూర్చుని ఉత్తరం కవరు చింపింది. తను కోపంతో వ్రాసిన ఉత్తరానికి ఇది సమాధానం కాబోలు అను కుంటూ వెనక్కి వాలి చదవటం మొదలెట్టింది శ్యామల.

ప్రియమైన శ్యామా!

నీకు కొన్ని విషయాలు చెప్పదల్చుకున్నాను: కొంచెం ఓపికతో చదివి అర్థం చేసికోగలవని ఆశిస్తున్నాను: నన్ను అపార్థం మాత్రం చేసికోకు. నిన్ను, నీ సంసారాన్ని చూసి ఆనందపడ్డానే కాని, నువ్వు ఊహించి వ్రాసినట్లుగా నీ మీద నాకు ఎటు వంటి ఈర్ష్యా, ద్వేషాలులేవు. నువ్వు అను కున్నంత అసూయాపరురాలిని కాను శ్యామా!

నువ్వు నా గురించి అంత కోపగించుకున్నా, అవమానపడ్డామన్నా నాకు బాధలేదు. మా అక్కయ్య తరువాత నాకు అంత దగ్గరయిన దానివి, ముఖ్య స్నేహితురాలివి నువ్వే. అందుకే నేను ఇంత వివరంగా వ్రాస్తూంట: ఏమిటో వ్రాస్తున్నానని అనుకోకు-చివరిదాకా చదువు.

నీకు గుర్తుందో లేదో, మా అక్క గురించి ఎప్పుడూ చెప్తూండేదాన్ని. మనం కాలేజీలో చేరిన రెండవ సంవత్సరం మా అక్క చనిపోయింది. జ్ఞాపకముందా? నాకు తోబుట్టువు అక్క. నాకు ప్రాణాతి ప్రాణమైన 'అక్క' పోయిందని బాధ పడ్తుంటే ఏమని ఓదార్చావో?

పోయిన వాళ్ళతో మనమూ పోలేము. చూడు నీకు తోబుట్టువులాంటి స్నేహితురాల్ని నే నున్నాను. దుఃఖం మర్చిపోవాలి వయా! అంటూ ఓదార్చావు. అంత దుఃఖంలోనూ నీ ఆసరాలతోనే నేను తిరిగి మనిషినయ్యాను. అనాటినుండి నువ్వు నాకు పూర్తిగా దగ్గరయ్యావు: నీకూ నాకూ మధ్య ఎలాటి దాపరికాలూ లేకుండానే ఒకే ప్రాణంలా మూడు సంవత్సరాల కాలం దొర్లించేశాం.

కాని...నీముందు ఒకే...ఒక్క విషయం రహస్యంగా ఉంచాను శ్యామా! అదే ఇప్పుడు బహిర్గతం చెయ్యాల్సి వచ్చింది. అందుకు నేను చింతపడటంలేదు. కాని ఒక్కటే బాధ-నువ్వునన్ను అపార్థం చేసికున్నావు.

అన్నట్టు అసలు విషయం మర్చిపోయాను: నీతోటి అక్కయ్య విషజ్వరంతో చనిపోయిందని చెప్పాను - గుర్తుందా? నిజంగా అక్కయ్య విష జ్వరంతో మరణించలేదు శ్యామా! అమాయకురా లయిన అక్కయ్య ఒక దుర్మార్గుని సాలెగూడులో చిక్కుకుని తన మాన ప్రాణాల నిచ్చివేసింది. లోకం వెయ్యబోయే నిందలు, కుటుంబానికి వచ్చే భయంకరమైన మచ్చని తల్చుకుని, భయపడి అక్కయ్య ఆత్మహత్య చేసుకుంది: కాని సహజ మరణం మాత్రం పొందలేక పోయింది.

ఆ విషయం కూడా, ఆమె కర్మకాండ పూర్తి అయ్యాకగాని నాకు తెలియ లేదు. అమ్మకి, నాన్నకి అక్కయ్య ఆత్మహత్య గురించి... తెలియదు. వారలా ఊహించను కూడా లేదు. ఆ విషయం నా కొక దానికే తెలుసు. నాకైనా ఎలా తెలిసిందో అప్పుడే అన్పిస్తుంది ఆ సంవత్సరం దసరా సెలవులకు మనం ఎంత ఆనం దంగా విడిపోయాం?

నిన్ను విడిచిపెట్టుతున్నా, అక్కయ్యతోటి మధుర క్షణాలు తల్చుకుని బాధమర్చి పోయేదాన్ని. శలవు లకు ఇంటికి వెళ్ళినప్పుడు కల్గే ఆనందం వర్ణించ టం చాతకాదేమో రోజూ ఉదయాన్నే లేచి బిందె తీసుకుని, అక్కయ్యకు తోడుగా చెరువుకు వెళ్ళటం; అక్కడే కబుర్లాడుకుంటూ సుఖం దడుక్కుని హాయిగా, ఆనందంగా ఇంటికి చేరటం: సాయంత్రం దేవాలయానికివెళ్ళి సన్నజాజులు కట్టినమాల ఇవ్వటం; అక్కడే సల్లరాతి మిద కూర్చుని ఫలహారం తినటం, కబుర్లు చెప్పు కోవటం తల్చుకుంటే ఇంకా ఆ రోజులు తిరిగి రావు. కాని...ఆ మధురమైన ఘటనలు మధురంగా వస్తుంటాయి. శనివారంనాడు సాయంత్రం అందరు స్నేహితురాళ్ళ గన్నేరు తోపులో మీటింగు...పండుగరోజు కొత్తబట్టలు కట్టుకుని స్నేహితురాళ్ళ ఇళ్ళు తిరగటం, రాత్రికి శాస్త్రులు గారి హరికథా కాలక్షేపం-ఇలా ఎక్కడికి బయలు దేరినా ఇద్దరం వెళ్ళేవాళ్ళం. ఏ పనిచేసినా జంటగ చేసేవాళ్ళం. అలాగే గడిచిపోయింది నా స్కూలు జీవితం. ఆనందమయ సంఘటనలు తల్చుకుంటే ఇప్పటికీ నా శరీరం ఏదో ఒక రకమైన వింత అనుభూతితో పులకరిస్తుంది శ్యామా!

కాని...ఈనాడు అవి రమ్మన్నా రావు. వచ్చి పోయిన అక్కయ్య బ్రతికి కనపడదు. అనుభూ తులుమాత్రం మిగిలి కావాలనుకున్నప్పుడుమాత్రం కనపడుతూ ఉంటాయి. ఏదో అంటూ ఏదో రాస్తు న్నాను అనుకుంటున్నావుగదూ? విసుగుకోకు. పూర్తిగా చదువు. దయచేసి నీ వట్ల నా విశ్వాసాన్ని నిండుమనసుతో అర్థంచేసుకో. ఆ తరువాత నన్ను ఏమైనా అను.

అక్కయ్య నా కన్నా మరీ పెద్దదేంగాదు. మహా అయితే మూడేళ్ళు పెద్దయి ఉండొచ్చు. ... ఎందుకో కొన్ని విషయాల్లో అక్కయ్య నా కన్నా చాలా పెద్ద అన్పించేది నాకు.

మా నాన్నగారి అమ్మ ... ఉండగా, పదేళ్ళ పసివయసులో అక్కయ్య ఇరవైఏళ్ళ యువకుడితో వివాహంజరిగిపోయింది. అప్పటికే ఆతనికి మతిచాంచల్యం ఉండట కాని ఎవ్వరూ చెప్పలేదు. కొన్నాళ్ళకి ఆయన దేశాలు పట్టి పోయాడు.

అంతే..ఉమ్మడిది. అక్కయ్యకా పసివయసు: ఇంతలో వియ్యాల వారితో స్పర్థలు రావటం, అక్కయ్య ఎదగటం, నాన్న వాళ్ళు పునర్వివాహ ప్రసక్తిలో చదువు మాన్పించటం జరిగిపోయింది. అక్కయ్య జీవితంలా కాకుండా ఉండాలని నన్ను కాలేజీలో చదివించటానికి ఇష్టపడ్డారు. సెలవుల్లో ఇంటికి వెడితే పొంగిపోయి ఆదరించే అక్కయ్య రెండో సంవత్సరంలో దసరా శలవులకి వెడితే నన్ను చూసి చాలా సాఫీగా పల్కరించింది.

ఎప్పటిలా చెరువుకు నీటికి వెళ్ళటానికి నన్ను లేపే అక్కయ్య నన్ను పిలవకుండానే వెళ్ళి పోయింది ఏమోలే అనుకున్నాను, కాని రెండు రోజులూ అలాజరిగేసరికి సహించలేకపోయాను. అదే విషయాన్ని కోపంగా అక్కని అడిగేశాను.

అక్కయ్య నవ్వింది, "నీ ముఖం, పదిరోజులు ఉండిపోయేదానివి నిన్ను కష్టపెట్టటం ఇష్టంలేక పిలవలేదు, అందుక్కూడా కోపమేనా?"

కాని ... ఆరోజు మాత్రం నాకు తొందరగ మెలకువ వచ్చింది. అక్కయ్య మెల్లగ లేచి వెళ్ళి బిందె చంకన పెట్టుకుని బయలుదేరింది. నన్ను పిలవలేదు. ఒంటరిగ వెడుతోంది. ఇప్పుడు నే వెళ్ళి జడిపించుతే ఏమవుతుంది? ఆ ప్రశ్న రాగానే లేచి నిలబడ్డాను. చాటుగ నెమ్మదిగ అడుగులో అడుగు వేసుకుంటూ చెట్లచాటుగ బయలుదేరాను. అక్కయ్య కన్పించటంలేదు.

ఏవో మాటలు నెమ్మదిగ విన్పిస్తున్నాయి. అక్క ఎప్పుడూ వెళ్ళే రేవుకు కాకుండా అవతలి రేవుకు వెళ్ళిందేమో అనుకున్నాను. అటు నాలు గడుగులు వేశాను. మాటలు స్పష్టంగా విన్పించ టంతో ఆగిపోయాను.

"ఇంకా ఎన్నాళ్ళు శేఖర్, ఈ దాగుడుమూతలు? నాకు చాలా భయంగా ఉంది. నువు ఊరెడుతా నంటున్నావు ఇంకా భయంగా ఉంది" అంటోంది అక్కయ్యగొంతు.

"నన్ను నమ్ము సుశీ! త్వరగ వచ్చేస్తాను. నిన్ను విడిచి ఉండగలనా?" అంటూంది పురుష కంఠం. నెమ్మదిగ చెట్టునానుకోబోయాను. అక్కడే పడుకున్న కుక్క దులుపుకుంటూ వెళ్ళిపోయింది. నేను ఉలిక్కిపడి చాటున నక్కాను. అప్పటికే వారిద్దరూ కంగారుగా విడిపోయి వెళ్ళిపోయారు.

నాతల తిరుగుతున్నట్టనిపించింది. అక్కయ్యేనా ఈ మాటలాడుతున్నది? హృదయం బద్దలైపోతున్నట్టనిపించి, చకచక అడుగులు వేసుకుంటూ వెళ్ళి మంచంమీద పడుకున్నాను మనస్సువేదెక్కి పోతోంది అక్కయ్యమీద అనేక అనుమానాలు పుట్టలు పుట్టలుగా పెరిగిపోతున్నాయి. అక్కయ్య వంక సూటిగ చూడలేకపోయాను.

మర్నాటినుండి నేనూ లేచిఇద్దరంకలసి చెరువుకు వెళ్ళి రావటం మొదలెట్టాము. ఇంకా నాల్గు రోజు

---

పార్లమెంటుకు పోటీచేస్తున్న ఒక అభ్యర్థి ఒక బహిరంగసభలో ఉపన్యసించ బోతున్నాడు. జనంలోనుంచి ఒకరు కోడి గుడ్డు విసిరారు. అతను ప్రశాంతంగా "యీ జనంలో నేనంటే యిష్టంలేనివారు కొందరున్నా, నా ఉపన్యాసం వినడానికి ఎక్కువమంది వచ్చారు" అన్నాడు.

"మేం ఎందుకొచ్చా మనుకున్నావ్." "జూ" దాకా పోయి కోతిని చూడ్డానికి కష్టమై, నిన్ను చూస్తే సరిపోతుందని వచ్చాం. అన్నారు సభికులు.

"ఈ కష్టంమాత్రం ఎందుకండీ..... యింటిదగ్గరేవుండి అద్దంలో మీ ముఖం చూసుకుంటే సరిపోయేది" అన్నాడా ఉప న్యాసకుడు.

---

లకు నా తలపులు అయిపోతాయనగా ఒకనాడు అక్కయ్య తలనొప్పిగ ఉందని తలుపులు వేసుకుని పడుకుంది. రాత్రికి భోజనం చెయ్యలేదు అమ్మ పాలుకలిపి ఇస్తే నేనే స్వయంగవెళ్ళి చేతికిఇచ్చి వచ్చాను. ఒక్కసారి నా వేపు పరిశీలనగాచూసి పాలగ్లాసు అందుకుంది.

తెల్లవారె! అక్క ఎంతకూ లేవకపోతే వెళ్ళి దుప్పటిలాగి చూశాను. శాశ్వత నిద్రలో అక్కయ్య!' నా గుండెలు ఆవటిచ్చి పోయినయ్ ఒక్క పరుగునవెళ్ళి లైటువేసి చూశాను నిశ్చయంగా అది అక్కయ్య శవమే. భీతిగా అరిచాను ఆ క్షణంలో ఏమని అరిచానో ఎలా అరిచానో తెలీదు.


ఇల్లంతా అమ్మ వెర్రిపేడుపులతో నిండిపోయింది. అందరూ అక్కయ్య రాత్రి తలనొప్పి జ్వరంతోనే చచ్చిపోయిందను కున్నారు. కొందరు విష జ్వర మన్నారు. ఏది ఏమైనా నాకు మాత్రం నమ్మ బుద్ధి పుట్టటంలేదు. అలా అని బైటకు అనటం ఇష్టంలేక పోయింది. ఆమె నా రక్తం పంచుకు పుటిన అక్క. అందరి దృష్టిలో మంచి చావు చచ్చిన అదృష్టవంతురాలు. అలాంటి పవిత్ర భావాన్ని పాడుచేయటం తెలివితక్కువ. నా ఆలోచననాలోనే ముడుచుకు పోయింది. అంతా అయిపోయింది. తలపులు దాటిపోయినై. అక్కయ్య కర్మ చేసే దాకా ఆగిపోవలసి వచ్చింది.

కర్మ జరిగిపోయిన రెండోనాడు ప్రయాణానికి పెట్టె సర్దుకుంటుండగ పోస్టు వచ్చింది రెండు కవర్లవి. అక్కయ్యకు వచ్చినవి. దానిమీద గుర్తు సరిఅయిన అడ్రసు కాదు అని చెబుతూంది. అందుకే రాసినచోటికే తిరిగి వచ్చాయి. అవి అక్కయ్య వ్రాసిన ఉత్తరాలే.

వణికే చేతులతో తలుపులు మూసి అంతకన్న వణికే హృదయంతో కవరు చింపి చదివాను.

'ప్రియా!

శేఖర్ !




వ్రాయకూడ దనుకుంటూనే వ్రాస్తున్నందుకు మన్నించు. నేను తల్లిని కాబోతున్నాను. అన్ని విషయాలు తెలిసి కూడా అలస్యం చేయకు శేఖర్ త్వరలో పని ముగించుకుని మూడు రోజులలో వస్తావని కోరుతున్నాను అలా జరక్కపోతే నిజంగా నా ప్రాణాలమీద ఆన.

ఇట్లు,
నీ
సుశీ.

ప్రాణాలు పోతున్నటనిపించింది: ఇల్లాంతా నిశ్శబ్దంగా ఉంది. రెండో కవరు విప్పాను.

ప్రియా!

శేఖర్ !

నమ్మినందుకు నాశనాన్ని తెచ్చుకున్నాను. కాని నాతోపాటు నా ప్రేమకు పాత్రుడయిన వ్యక్తి నాశనాన్ని నేను కోరను. నా ప్రాణాల మీద ఆన వేశాను. గడువు మించి నిరీక్షించాను. ఈ జన్మలో కాకపోయినా. మరో జన్మలోనైనా న్యాయమైన భర్తకోసం ప్రార్థిస్తూ జీవితానికి అంతం కల్పించుకొంటున్నాను. నీ జ్ఞాపక చిహ్నాలనన్నింటినీ దేవాలయం ప్రక్కన మర్రిచెట్టు తొర్రలో ఆమలుకప్ప ఉంచాను. తీసికోగలవు.

ఇట్లు,
నీదైన—
— నీదికాని
సుశీల

ఆ క్షణాన నా మనస్సు గర్వపడింది. నిజంగా అక్కయ్యది ప్రేమపూరిత హృదయం. అలాంటి సుకుమార ప్రేమ పుష్పాన్ని అందుకుని ఆనందించలేని నీచుడికి ప్రేమని ధారపోసి ప్రపంచం నుండి జారిపోయింది. తన జీవిత నాశనకారుడిని బయటపెట్టకుండా తన నిండైన ప్రేమని బలి ఇచ్చింది.

అక్క జీవిత నాశనానికి కారకుడైన ఆ దుర్మార్గుడిని. అంటు తెలిస్తే అతని సర్వనాశనాన్ని చూద్దును అనుకున్నాను. కాని అతడెవరో. ఏమిటో లేశమాత్రంగా కూడా తెలియదు నిస్సహాయంగా కూర్చుండిపోయాను.

సాయంత్రం సంధ్య చీకట్లు ముసురుకుంటూండగ, దేవాలయానికి వెళ్ళి నల్లరాతిమీద కూర్చున్నాను. అక్కయ్య ప్రేమ గుర్తులన్నీ తనలో దాచుకుని నిండుగ నిలబడింది మర్రిచెట్టు. కొంచెం చీకట్లు వ్యాపించాయి. నెమ్మదిగ చెట్టు దగర కెళ్ళి తొర్రలో వెతికాను. ఒక చిన్న దంతపుపెటి మాత్రం దొరికింది. మరేమి దొరకలేదు. కొంగు కప్పుకు త్వరత్వరగ యిల్లు చేరాను. లాంతరు దగ్గర పెట్టుకుని పెట్టి తెరిచి చూశాను. అందులో అతడు వ్రాసిన ప్రేమలేఖలు. దంతంతో చెక్కిన చిన్ని కృష్ణుని బొమ్మ. పచ్చ పొదిగిన వ్రేలి ఉంగరం ఉన్నాయి.

ఆ పెట్టిని పాత గుండులో చుట్టి నా పెట్టెలో పెట్టి తాళం వేశాను. అది ఇంక ఈ ఇంట్లో ఉండటం సబబుకూడా కాదు. హాస్టలుకు రాగానే నా పెట్టే, నీ పెట్టే అని భేదం ఉండదు గనుక. నువ్వు లేని సమయం చూసి కీబోర్డ్‌లో పెట్టి తాళం వేశాను. తాళంచెవి ఎప్పుడూ [illegible] నా బ్లౌజుకు గుచ్చుకుని ఉంచేదాన్ని.

తిరిగి దాన్ని మనం హాస్టలు వదలి పోయే ముందు మాత్రమే తీశాను శ్యామా!

అసలు విషయం నాకూ తెలుసు ఆ ఉత్తరాల సారాంశాన్నిబటి అతనిపేరు 'శేఖర్: అని సరదాగా ఉద్యోగం చేస్తున్నాడనీ మాత్రమే తెలిసింది. అంతకుమించి మరేమీ తెలియలేదు. ఆ తరువాత సెలవులకు వెళ్ళినప్పుడు. ప్రక్క ఇంటి పిన్నిగారింటికి వెళ్ళాను. వాళ్ళపాప మా పూర్వ స్కూల్లో ఫిఫ్తుఫారం చదువుతోంది. ఆ పాపని, మీ స్కూల్లో శేఖరం మాష్టారున్నారా? అని అడిగాను శేఖరం మాష్టారా! ఇప్పుడు లేరు. నాలుగెల్లక్రితం ఉండేవారు' ఆయనబాగా ధనవంతుడని విన్నాం: ఎం.ఏ. చదివారంట. ఆయనకి పల్లె వాతావరణం చాలా ఇష్టంట. అందుకని సరదాగా ఇక్కడ ఉద్యోగంలో చేరారు. ఆయన తండ్రికేదో జబ్బుగా ఉందని కబురుపెటి వెళ్ళారు. ఆయన తండ్రి చని పోయారట. అక్కడినుండే రాజీనామా ఉత్తరం పంపారు అంతే ఇంకో శేఖరం మాష్టారెవరూ లేరు.

'పెద్దక్కయ్యకూడా ఆ మాష్టారిగురించి అప్పుడప్పుడూ అడుగుతుండేది. మీకేమైనా బంధువా చిన్నక్కా?" అంటూ అమాయకంగా అడిగిందా పిల్ల.

'అవును' అనిమాత్రం అనగలాను.

"ఎలా ఉంటారు?" అనుకోకుండా అడిగేశాను.

ఆ అమ్మాయి నా వంక తిరిగి అనుమానంగా చూసింది.

తరువాత. "చాలాచాలా అందంగా ఉంటారు; తెల్లగ ఉంటారు. ఎప్పుడూ నవ్వుతూ సరదాగా ఉండేవారు. మేము స్కూలు ఫంక్షనుకు డాన్సు ప్రోగ్రాము ఇచ్చాము. అందులో మాతో పాటు నిలబడ్డారు చూపిస్తానుండు" అంటూ చిన్న కార్డుసైజు ఫోటో తీసుకొచ్చింది

సుమారుగ ఇరవైమంది ఉన్న ఆ చిన్న ఫోటోలో అతన్ని ఎలా చూడగలను? ఎలా గుర్తుపటగలను? అయినా నా ఆశ చావలేదు. నాకోసం పోలేదు పోదు - దృఢంగా అనుకొని లేచి నిలబడ్డాను.

"చిన్నక్కా! ఎందుకుచెప్పు? అంత అవసరమైతే స్కూల్లో లేడీ టీచర్స్ రూంలో కొంచెం పెద్దసైజులో తీయించుకున్న ఫోటో ఉంది. అది అడిగి తీసుకురానా? అందులో బాగా కనపడుతున్నారు" అన్నది ఆ పాప.

"రేపు తప్పక తీసుకురా చూడాలి" అన్నాను.

ఆ మర్నాడు పాపఫోటో తీసుకువచ్చియిచ్చింది. ప్రత్యేకంగ కన్పిస్తున్న ఆ అందమైన ఆకారం అన్నమాట- అక్కయ్య జీవిత నాశనకారుడు!

నీ జీవిత నాశన కారిణిని నేను అవ్వాలి శేఖర్! అనుకున్నాను కసిగా, ఫోటో ఆ పాపకిచ్చివేస్తూ.

ఆ తరువాతమనం విడిపోవటం. నా ఎం.ఎస్.సి. నీ వివాహం. అప్పటి మా పరీక్షలు. నాకు ఎంతో నిరుత్సాహ మయ్యింది నువ్వు పంపిన నీ పెళ్ళిఫోటోలు చూశాను? పెళ్ళికొడుకును

ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం కాని.గుర్తురావటం లేదు చాలాసేపు ఆలోచించాను చివరకి ప్రక్కింటి పాప, చూపిన ఫోటోలో శేఖర్ గుర్తుకొచ్చాడు.

నా గుండెలు గుబ గుబ లాడినయ్; అమ్మో నా శ్యామల భర్త! అలా కాకూడదు అనుకున్నాను వెంటనే నా తెలివి తక్కువతనానికి నాకే నవ్వు వచ్చింది. అంతా పిచ్చి ఆలోచనే, మనుష్యులను పోలిన మనుషు లుండరా, అన్నదమ్ముల్లో ఒకే పోలికలు కనబడవా; ఫోటోలతోనే నిర్ణ ఇస్తావా? అంతరాత్మ నవ్వింది. ఇంక ఆలోచించలేక పోయాను.

శలవులో అయినా నిన్ను చూడాలను కున్నాను కాని నువ్వూ నీ శ్రీవారూ ఏ ఊళ్ళో షికారులో ఉంటారో, ఊహించలేక ఊరుకున్నాను. చూస్తూండగానే రెండేళ్ల గడిచిపోయినయ్. నువ్వు పాపడికి తల్లివికూడా అయ్యావు. మనమధ్య ఉత్తరాల బంధంతప్ప సుఖ దుఃఖ విషయం కరువయి పోయింది.

తరువాత ఇక్కడకు అకస్మాత్తుగా అనుకోకుండా వచ్చి జాయినవ్వాల్సి వచ్చింది నువ్వు ఈ ఊళ్ళో ఉన్నావని తెలిసి, ఇక్కడనేను స్థిరపడినాక కాని వచ్చి ఆశ్చర్యపర్చ కూడదను కున్నాను. నీ ఉత్తరాలో విషయాలనిబట్టి నే వచ్చిన కాలేజీకోనే నీ శ్రీ వారు కూడా ఉంటారని తెలుసుకున్నాను. మొదటిసారి అతన్ని చూసి పిల్ల జమిందారేమో అనుకున్నాను! వెంటనే గుర్తుపట్టాననుకో పలకరించి పరిచయం చేసుకుందా మనుకున్నాను, కాని వెంటనే ధాధ అన్పించింది. నాకు నేనుగ పరిచయం చేసుకోవటం. అందునా క్రొత్తగవచ్చి చాలెంజిసుకున్నదాన్ని. మరో డిపార్టుమెంటులో మగవాణ్ని పలకరిస్తే ఎలా ఉంటుంది, అందుకనే ఊరుకున్నాను.

ఆ మరునాడు అతనితోసహా కారేసుకుని మా ఇంటో దిగావు నేనే నిన్ను ఆశ్చర్యపర్చాలను కున్నాను. కాని నువ్వే నన్ను అందులో ముంచేశావు. అతనిద్వారా తెల్సుకుని వచ్చావన్నమాట. నువ్వు నా మీద విసుగూరాలేశావు నిజంచెప్పినా నమ్మలేదు. బలవంతంగా మీ ఇంటికి తీసుకెళ్ళావు. కాని నా కక్కడ లభించిందేమిటి? అశాంతితో కూడిన బాధ అక్కడ నీ భర్త ప్రవర్తన నన్ను ముళ్ళలోకి నెట్టిందంటే నువ్వు నమ్మగలవో లేదో అనుమాన మన్పిస్తుంది నాకు. అంత అతి చనువు చూపిస్తాడని అనుకోలేదు నేను. నువ్వు చూస్తే ఎలా ఊహిస్తావో ఆలోచించలేకపోయాను. నీ నిర్మలమైన స్నిగ్ధమైన ముఖంచూస్తే అన్పించింది నీ హృదయం, చాలా గొప్పదని నీ ప్రేమ స్థిరమైందని. నీ నిర్మలమైన ప్రేమలో అతనిపట్ల నీ కటువంటి అనుమానమూ, అసంతృప్తివేమో అనుకున్నా... అతని ప్రవర్తనే అంతగా. చాలు అను కుని సరి పెట్టుకున్నాను.

నిన్ను కలుసుకోవాలని ఎంతో ఉన్నా నీ యింటికి రాలేకపోతున్నాను. నా ప్రవర్తనమూసి. నేను నీపట్ల అసూయపడుతున్నానని అనుకున్నావు. నిజమే. అలాటి స్థితిలో ఎవరైనా అలానే ఊహిస్తారు. కాలేజీలో మాత్రం అతన్ని తప్పించుకోలేకపోతున్నాను.

మొన్న మా ఊరు వెళ్ళినప్పుడు పుస్తకాల బీరువా వెతుకుతుంటే ఒక ఫోటో దొరికింది. అది శేఖర్ ఫోటో! వెనక్కి త్రిప్పి చూశాను. శేఖర్ సుశీల అని వ్రాసివుంది. అవి అక్కయ్య వ్రాసిన అక్షరాలు. ఫోటో పరీక్షగా చూశాను. కుడిబుగ్గమీద పెసరబద్దంత పుట్టుమచ్చ కొట్టొచ్చినట్లుగ కన్పించింది. సరిగ్గా మీ శ్రీ వారికికూడా అంతే పుట్టుమచ్చ అక్కడే అతనికీ ఆ ఫోటోకీ తేడా లేదు. అంటే మీ శ్రీ వారి పూర్తిపేరు "రాజశేఖర్" అన్న మాట అనుకున్నాను. కాలేజీలో అందరూ అతన్ని 'రాజు' అనే పిలుస్తారు. అతడు నా శ్యామల భర్తే ఒక్క క్షణం నాకు ఎక్కడున్నానో అన్న విషయం మర్చిపోయి కూర్చుండి పోయాను.

శలవులు రాగానే వచ్చేశాను, కాని నిన్ను చూడాలంటే భయం, నీ పండువంటి జీవితంలో కల్లోలం రేపటం నాకిష్టంలేదు. నీవు నాతో మాట్లాడకపోయినా నువ్వు సుఖంగావుంటే నాకంతే చాలు.

నిన్నరాత్రి అతడు నాదగ్గరకొచ్చాడు. ఏమేమో

oooooooooooooooooooooooooo

పిచ్చివాడు : డాక్టరుగారూ, యివ్వాళ ఒకడు నీళ్ళలోపడితే బయటి-లాగి రక్షించాను.

డాక్టరు: గుడ్ – ఇంప్రూవ్ అవుతున్నావ్ ఓ పది రోజుల్లో డిశ్చార్జ్ చేస్తాను.

పిచ్చివాడు; హి – హి – హి – నేనేగా వాణ్ణి నీళ్ళలో తోసింది!

డా : నాన్సెన్స్ నిన్ను పదినెలలదాకా పంపించేది లేదు.

oooooooooooooooooooooooooo

మాట్లాడాడు. నా గుండెలు దడ దడ లాడుతూనే ఉన్నాయి. నెమ్మదిగా నా దగ్గరకొచ్చిన విషయం బయటపెట్టాడు. ఒక రకంగా నన్ను వాంఛించాడు. నాకు మతిపోయినంత పనైంది ఏమిటిది. అనుకున్నాను. నన్ను చూడగానే అనుకొన్నాట. 'ఎక్కడో చూసినట్టుందని' నేనూ మాటలోపెట్టి కనుక్కొన్నాను. ఎక్కడెక్కడ ఉద్యోగం చేసిందీను, అన్నీ చెప్పాడుకాని మా వూరి సంగతి చెప్పలేదు.

నేనే బయటపెటాను. 'మిమ్మల్ని ఆ వూరిలో చూసినగుర్తే'' అంటూ చివరకునరదాగా ఆ వూరి స్కూల్లో టీచరుగా చేశానని చెప్పుకున్నాడు. నాకు అసహ్యం కోపం ముంచుకొచ్చింది. కాని అతడు నా శ్యామల హృదయ మందిరంలో పవిత్ర పుణ్యమూర్తి, నా అక్క జీవితాన్ని సర్వనాశనం చేసిన పుణ్య పురుషుడు! నేనేం చేయగలను? నేనేం చేయ గలను? దానికి సమాధానం లేదు.రాదు.

అతను అక్కయ్యకి వ్రాసిన లేఖలన్నీ ఇందులోనే ఉంచుతున్నాను ఇప్పటికైనా నన్ను నమ్మలేవా శ్యామా? మిగిలిన ప్రేమ కానుకలన్నీ అతనితోనే సాయంత్రం పంపిస్తాను. అతనుండే నిజాన్ని కక్కించు శ్యామా! మీ ఇద్దరిమధ్యా నా జోక్యం మంచిదికూడాకాదు. భర్త ప్రేమలో గుడ్డిగ కొట్టుకు పోవడమే ధ్యేయంకాదు. జీవితానికి అందులోహెచ్చుతగ్గులు గ్రహించి సరిగ్గాదిద్దుకుంటే అందమూ ఆనందమూ మిగులుతాయి.

నీ భర్తని మన్నించు, అతనిని అర్థంచేసుకుని అతని లీలలు ఇంక కట్టించు. నీ జీవితాన్నైనా వెలుగునింపుకో శ్యామా! బాధపడకు. జీవితంలో గొప్పతన మనేది కష్టసుఖాలనే వాటిల్లోనే బయటపడుతుంది. గుడ్డందోలేదో నువ్వు నా తోబుట్టువు తరువాత దానివి అని ఏనాడో అనుకున్నాను. సరిగ్గా అదే స్థానంలో ఉన్నావు. నా అక్క జీవితంలో ప్రవేశించిన వ్యక్తే నీ జీవిత భాగస్వామి అయ్యాడు. అంతా వింతగ అన్పిస్తుంది. విధి లీలలు అంతేమరి.

నా ఉద్యోగానికి ఈ రోజే రిజైను చేసి ఈ రాత్రి (జాయిన్)కి వెళ్ళిపోతున్నాను. మీ ఎవ్వరి మీదా కోపంతో మాత్రంకాదు. ఒంటరి జీవితం కష్టం కనుక వెళ్ళిపోతున్నాను. నీ సోదరి వివాహానికి మీ ఇద్దరూ తప్పక రావాలి. అక్కయ్య ఆత్మశాంతి కోసమైనా 'శేఖర్'ని అల్లుడిహోదాలో ఈ ఇంటికి తీసుకురా నువ్వెప్పటికీ నా తోబుట్టువువే శ్యామా! ఈ విషయం మన ముగ్గురిలోనే అంతం కావాలని ఆశిస్తూ—

నీ,
వసంత.

శ్యామల చేతులు వణికిపోతున్నాయి. మనస్సంతా చీకటిగా ఉంది. ఎంతసేపు అలా కూర్చుందో ఆమెకే తెలియదు. కళ్ళలో నీరు ఇంకిపోయింది. అప్రయత్నంగా 'వసూ, నువ్వు.. నువ్వు ఎంత మంచిదానవో అర్థం చేసికోలేక పోయాను. నన్ను క్షమించు వసూ' సుశీల అక్కయ్య దేవతేమో కదూ? అనుకుంటూ బావురుమంది శ్యామల. ఇల్లంతా నిశ్శబ్దం: ఎవ్వరూ వినలేదు.

గోడగడియారం ఐదు గంటలు కొట్టింది. కాలం ఎంత జరిగింపోకూడా తెలియటంలేదు. జీవితంలో చీకటే వ్యాపిస్తూంటే ఈ చీకటి లెక్కేమిటి అన్నట్టుగ ఉంది శ్యామల మనస్సు. అప్పుడే వచ్చిన రాజు 'శ్యామా చీకట్లో కూర్చున్నావే' అంటూ లైటు వేశాడు."

అతని చేతిలో ప్యాకెట్ ఉంది, అది ఏమిటో శ్యామలకి తెలుసు.

"శ్యామా! నీ బర్త్‌డే అని నాకు చెప్పలేదే, నీ ఫ్రెండుకు చెప్పావట ఇదిగో ఈ ప్రజంటేషన్ నికిమ్మని పంపింది. ఉద్యోగానికి రిజైన్ చేసి, ఈ రాత్రికే వెళ్ళిపోతోంది. పనిలోవుందట. రాలేకపోతున్నానంది. మనం స్టేషనుకెళ్ళాలి బయలుదేరు" అంటూ గబగబ వెలుతున్న భర్తముఖంలోకి నిర్లిప్తంగా చూస్తూ. పాలిపోయిన వదనంతో. నిర్వికారంగా కూర్చుండిపోయింది శ్యామల.

*